


రక్షణ రంగ ఎగుమతుల హబ్‌గా మడకశిర

ప్రజాశక్తి-మడకశిర టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి కియా కార్లు, హార్టికల్చర్ పండ్ల ఎగుమతే కాదు.. ఇకపై అత్యాధునిక రక్షణ పరికరాలు కూడా తయారు చేసి రక్షణ రంగ ఎగుమతలు హబ్‌గా మారబోతోంది. దేశ రక్షణ రంగంలో దిగ్గజమైన భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన అగ్నేయాస్త్ర ఎనర్జెటిక్స్ లిమిటెడ్ మడకశిర నియోజకవర్గంలో మెగా ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అగ్నేయాస్త్ర ఎనర్జెటిక్స్ రూ. 2,400 కోట్ల భారీ పెట్టుబడితో అత్యాధునిక రక్షణ రంగ ఉత్పత్తుల కేంద్రం నిర్మించనుంది. ఈ ప్లాంట్‌ను కేవలం దేశీయ అవసరాల కోసమే కాకుండా ప్రపంచం నలుమూలల పలు దేశాలకు సరఫరా చేయడానికి గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటివరకూ చర్చల దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు అధికారికంగా ఖరారైంది. భారత్ ఫోర్జ్ తన అనుబంధ సంస్థ అగ్నేయాస్త్ర ఎనర్జెటిక్స్ లిమిటెడ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(ఎపిఐఐసి)తో భూమి కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ)కు అధికారికంగా తెలిపింది. మడకశిర మండలంలోని ఆర్.అనంతపురం గౌడనహళ్లి గ్రామాల సమీపంలో 949.65 ఎకరాల్లో ఈ కేంద్రం నిర్మించనుంది. ఇది ఒక కీలకమైన ముందడుగు. ఎందుకంటే లిస్టెడ్ కంపెనీలు ఇలాంటి పెద్ద ఒప్పందాలను స్టాక్ ఎక్స్ఛేంజీలకు అధికారికంగా తెలియజేయడం అంటే ఆ ప్రాజెక్ట్ ఇక ప్రారంభానికి సిద్ధంగా ఉందని సూచిస్తుంది. ఇందులో క్షిపణులు, రాకెట్లు, ఫిరంగి గుండ్లతో పాటు అన్ని రకాల రక్షణ మందు గుండు సామగ్రి తయారుచేయనున్నారు. ఈ ప్లాంట్ ప్రారంభమైతే ఈ భారీ ప్రాజెక్ట్ వల్ల 550 మందికి పైగా యువతకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. పరోక్షంగా వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మడకశిర అంతర్జాతీయంగా పేరు గడిస్తుంది. ఈ ప్రాంతాన్ని రక్షణ రంగంలో హబ్‌గా మార్చే దిశగా ఇది ఒక కీలకమైన ముందడుగు అడుగు. త్వరలోనే ఈ ప్రాంతంలో పనులు ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.



BHARAT FORGE

September 4, 2025

To
BSE Limited
Corporate Relations Department
Phiroze Jeejeebhoy Towers
Dalal Street, Fort, Mumbai 400 001
Maharashtra, India
Scrip Code: 500493

National Stock Exchange of India Limited
Listing Department
Exchange Plaza, Plot No. C/1, G Block
Bandra Kurla Complex, Bandra (East)
Mumbai 400 051, Maharashtra, India
Symbol: BHARATFORG

Sub.: Intimation regarding acquisition of land by a step-down wholly owned subsidiary of the Company

Ref.: Regulation 30 of the of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ('Listing Regulations')

Dear Sir / Madam,

This has reference to our earlier intimation dated July 3, 2025, regarding incorporation of a step-down subsidiary namely, Agneyastra Energetics Limited ("Agneyastra") through Kalyani Strategic Systems Limited ("KSSL"), a wholly owned subsidiary of Bharat Forge Limited ("the Company").

We are pleased to inform you that Agneyastra has entered into an agreement with Andhra Pradesh Industrial Infrastructure Corporation Ltd., an industrial infrastructure agency of the Government of Andhra Pradesh, for purchase of a land parcel admeasuring approx. 949.65 acres situated at Madakasira, Anantapur District for undertaking development of an End-to-End Defence Energetics Manufacturing Complex, including High Explosives Manufacturing plant, ammunition filling plant, gun propellant facility, and provisions for future expansion into energetics for Rockets, missile systems, Space launch vehicles followed by advanced energetics.

This acquisition of land is in line with Company's growth objective and will allow the Company to further expand its presence in the Defence sector.

Kindly take the same on record.

Thanking you,

Yours faithfully,
For Bharat Forge Limited
TEJASWINI RAMKRISHNA CHAUDHARI
Tejaswini Chaudhari
Company Secretary and Compliance Officer
Membership No.: A18907

KALYANI
CIN L25209PN1961PLC012046
BHARAT FORGE LIMITED, MUNDHWA, PUNE 411 036, MAHARASHTRA, INDIA.
PHONE: + 91 20 6704 2476 6704 2451 6704 2544 (Secretarial) Fax 020 2682 2163
Email: secretarial@bharatforge.com WEBSITE: www.bharatforge.com

ప్రభుత్వంతో చేసుకున్న ఎంఒయు పత్రం

ట్రంప్ సుంకాలతో దేశానికి నష్టం

◆ భారాలు వేస్తున్నా మోడీ నోరుమెదపరా..?

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.రాంభూపాల్



నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎడాపెడా భారత దేశ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులపై సుంకాలు వేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ నోరుమెదపడా అని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేస్తున్న సుంకాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నాడు పుట్టపర్తి గణేష్ సర్కిల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాంభూపాల్ మాట్లాడుతూ భారతదేశంలో ఉత్పత్తి జరిగే ఎగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకం విధిస్తూ నిర్ణయం చేశారన్నారు. ఇదే సమయంలో అమెరికా నుంచి దిగుమతి వస్తువులపై ఎలాంటి సుంకాలు విధించరాదంటూ ట్రంప్ చెప్పిన మాటలను మోడీ పాటించడం సిగ్గుచేటన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పత్తి, అక్వా, ఫార్మా తదితర పంటలపై సుంకాలు విధిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వైసిపి అధ్యక్షుడు జగన్ నోరు మెదపకపోవడం విచారకరం అన్నారు. భారత్ రష్యాతో చమురు దిగుమతి చేసుకుంటోందని అలా కాకుండా తమతోనే కొనాలని ట్రంప్ ఆంక్షలు పెడుతూ పెత్తనం చెలాయిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలమైన ప్రధాని అని గొప్పలు చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ సుంకాలపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఇక జీఎస్టీ తగ్గించామని ఒకవైపు చెబుతూ మరో వైపు దాని అమలు చేసే బాధ్యత వ్యాపారులదే అనడం కేంద్రం ద్వందనీతికి నిదర్శనం అన్నారు. ఎటు తిరిగి ప్రజలపై భారాలు మోపడమే మోడీ పాలన్నారు. దేశంలో అంబానీ, ఆదానీ ప్రయోజనాలు కాపాడడమే లక్ష్యంగా మోడీ పనిచేస్తున్నారన్నారు. మోడీ పాలనలో ప్రజలకు జరిగే నష్టాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రామకష్ణ, జిల్లా రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెనుకొండ హరి, జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు జెడ్పీ.శ్రీనివాసులు, జివిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, ఫిరంగి ప్రవీణ్, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : భారతదేశంపై అమెరికా అధ్యక్షుడు వేస్తున్న 50 శాతం సుంకాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ గురుప్రసాద్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు సదా శివ రెడ్డి, నాగరాజు, అశ్వర్థ రెడ్డి, వెంకటేష్ నాయక్, నారాయణప్ప పాల్గొన్నారు.

చాకర్లపల్లిలో చిరుత సంచారం



కోళ్ల ఫారం వద్ద ఉన్న చిరుత

సోమందేపల్లి : మండలంలోని చాకర్లపల్లి గ్రామ సమీప పొలాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామ సమీపంలోని తన కోళ్ల ఫారంలో చిరుత సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డు అయిందని రైతు గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి కోళ్ల ఫారంలో ఒక కోడి మృతి చెందిందని, దీంతో అనుమానం వచ్చి సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా అందులో చిరుత సంచరిస్తున్నట్లు గుర్తించానని రైతు తెలిపాడు.

మాజీ మంత్రి రామచంద్రారెడ్డి ఆశయాలు కొనసాగిస్తా

జయంతి సభలో మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

మాజీ మంత్రి, మా నాన్న ఎస్.రామచంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తానని రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు. మండలంలోని రాంపురం గ్రామంలో శనివారం మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి రామచంద్రారెడ్డి సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తన తండ్రితో ఉన్న మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఆమె మాట్లాడుతూ పేద వారికి సహాయ పడాలని, పది మందికి ఉపాధి చూపాలని తన తండ్రి నేర్పారన్నారు. మా నాన్న జ్ఞాపకార్థం స్థాపించిన ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్య, వైద్యంకు పెద్ద పీట వేస్తామన్నారు. 2009లో రాజకీయ అరంగ్రేటం చేసిన నేను ఎంతో కష్టపడ్డానన్నారు. నాటి నుంచి నేటి వరకూ సవితమ్మ యువసేన, ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అండగా ఉన్నాయన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయ్యానని, మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎవరికీ దక్కని అవకాశం మా నాన్నకు దక్కిందన్నారు. ఆయన 14 శాఖలకు మంత్రిగా పని చేసే అవకాశాన్ని టిడిపి కల్పించిందన్నారు. రాంపురం, పెనుకొండలో రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం రాంపురం పంచాయతీ వాసులకు చిరు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ వాసులు పాల్గొన్నారు.



ఎస్.రామచంద్రారెడ్డి సమాధికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

'సూపర్ సిక్స్-సూపర్ హిట్'సభను జయప్రదం చేద్దాం

అనంతపురంలో ఈ నెల 10వ తేదీ నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను విజయవంతం చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆ సభకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరవుతారని, నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగారాజు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, నాయకులు నారాయణస్వామి, మాధవనాయుడు, చంద్రమౌళి, ఈశ్వరప్రసాద్, శ్రీరాములుయాదవ్, త్రివేంద్ర, రమణమ్మ, చంద్రకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'పురం' ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి - అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ టిఎస్.చేతన్ తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన శనివారం స్థానిక పురం ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రోగులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేయని సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను అవసరాన్ని బట్టి కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పార్కింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్తనిధి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతకు ముందు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపీ చీటీల విభాగాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పార్కింగ్ సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బిఎస్.విద్యాసాగర్, బి.బాలాజీ, సి.అన్నపూర్ణ, శ్రీనివాస్ నాయుడు, వి.శ్రీదేవి, టిఎస్.ప్రభు కుమార్, బి.మధుసూదన్, ఎం.శ్రీదేవి, డిఎంఅండ్‌హెచ్ఒ ఫైరోజా బేగం, ఆసుపత్రి సూపరింటెండెంట్ సి.అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



అసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పనులను వేగవంతంగా పూర్తి చేయండి

పట్టణంలోని ఎంజిఎం మైదానంలో ఆగిన నిర్మాణ పనులను పునరుద్ధరించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఇండోర్ షటిల్ స్టేడియం పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో చర్చించి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిఎస్.విద్యాసాగర్ పాల్గొన్నారు.

తూముకుంట బ్యాంకు చోరీ కేసు ఛేదింపు

అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుడు అరెస్ట్

రూ.2కోట్ల విలువజేసే రెండు కిలోల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఉమ్మడి జిల్లాలో సంచలనం రేపిన హిందూపురం మండలం తూముకుంట ఎస్‌బిఐ బ్యాంకు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించి అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసి అతని నుంచి రూ.2 కోట్ల విలువజేసే రెండు కిలోల బంగారు నగలు, కారును స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం నాడు పుట్టపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వి.రత్న విలేకరులకు వెల్లడించారు. ఈ ఏడాది జులై 26వ తేదీన తూముకుంట ఎస్‌బిఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. బ్యాంకు లాకర్లను తెరిచి అందులో ఉంచిన బంగారు నగలను ఎత్తుకెళ్లారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా హర్యానా రాష్ట్రం గుర్గాన్ జిల్లా, బొండ్సి తాలూకా, సాన్వర్ గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ పన్వార్ చోరీకి పాల్పడినట్లు తేలింది. పాత నేరస్తులతో ముఠాగా ఏర్పడి ఇతను పలు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడ్డాడు. అందులో భాగంగానే తూముకుంట బాంకులోనూ చోరీ చేసి నగలు ఎత్తుకెళ్లాడు. నిందితుని గుర్తింపు అనంతరం ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, తిరుపతి పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం, అందిని సమాచారం మేరకు నిందితున్ని అరెస్టు చేశారు. అతని నుంచి రూ.2కోట్ల విలువజేసే రెండు కిలో బంగారు ఆభరణాలు, చోరీకి ఉపయోగించిన కారు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై దేశంలోని పలు రాష్ట్రాల్లో 14 కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన మరొక ముఠా సభ్యుడు పరారీలో ఉన్నారని, త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు

అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హిందూపురం డీఎస్పీ కెవి.మహేష్, సిఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, శేఖర్, జైపాల్ రెడ్డి, రాజ్ కుమార్, జనార్ధన్‌తో పాటు ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, తిరుపతి ప్రత్యేక పోలీస్ బందాలను ఎస్పీ రత్న అభినందించి ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు. విలేకరుల సమావేశంలో హిందూపురం డీఎస్పీ కెవి.మహేష్, సిఐ ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్ శేఖర్, జైపాల్ రెడ్డి, రాజకుమార్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



అంతర్‌రాష్ట్ర దొంగ నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలను చూపుతున్న ఎస్పీ వి.రత్న

వాలంటీర్ల విధులు మాతో చేయించొద్దు

గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక



కమిషనర్ ఛాంబర్ ముందు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలుపుతున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

గ్రామ, వార్డుల్లో వాలంటీర్లు నిర్వహించాల్సిన విధులను కార్యదర్శులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయడం తగదని గ్రామ, వార్డు సచివాలయాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. వాలంటీర్ల విధులను చేయాలని ప్రభుత్వం ఆదేశించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం విధులు బహిష్కరించి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వాలంటీర్లు చేయాల్సిన పనులను తమతో చేయించడం సరికాదన్నారు. వాటిని తాము బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శులందరికీ నోషనల్ ఇంక్రిమెంట్ల విషయమై, నిర్దిష్టమైన జాబ్‌చార్ట్, మాత శాఖలో విలీనం చేసి శాఖ అధికారులు మాత్రమే పర్యవేక్షణ చేసే విధంగా చూడాలని కోరారు. ఈ ప్రభుత్వం గడిచిన ఒకటిన్నర సంవత్సరం నుంచి వాలంటర్ల విధులను సచివాలయ ఉద్యోగులకు కేటాయించి అధిక పని ఒత్తిడిని పెంచుతోందన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో గ్రామ,వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఉప కార్యదర్శి అశ్వర్థ, జిల్లా అధ్యక్షులు శివరాజ్, ఉద్యోగుల సంఘం నాయకులు చరణ్, హరినాథ్, జీవన్, శంకర్, అనిల్ ప్రవీణ్, నరసింహులు, తేజస్విని, శ్వేత, సుభాషిని, సౌజన్య, భాస్కర్, వరలక్ష్మి, బూతే గౌడ్ పాల్గొన్నారు.

అందుబాటులో లేని తహాశీల్దార్..!

కార్యాలయం బయట యువకుడు నిరసన

ప్రజాశక్తి-చిలమత్తూరు



కార్యాలయంలో బైఠాయించిన శ్రీనివాస్

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఏ తహాశీల్దార్ కూడా పట్టుమని పది రోజులు కూడా ఉండని పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఉండాలనుకున్నా నేతల ఒత్తిళ్లతో సెలవులో వెళ్లిపోతున్నారు. ఇక పోతే హిందూపురం తహాశీల్దార్‌గా పనిచేసే వెంకటేష్‌కు రెండవ సారి చిలమత్తూరుకు ఎఫ్ఎసి తహాశీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన కూడా ఎప్పుడూ కార్యాలయంలో కనిపించరన్న విమర్శలు ఉన్నాయి.

యువకుడు నిరసన

ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తన సొంత భూమిని విక్రయించుకోవాలని చూస్తే ఆన్‌లైన్‌లో చూపడం లేదని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈసీ తీయగా తన భూమి విస్తీర్ణం సరిగా చూపడం లేదని, దీనిని సరి చేయించుకోవాలని కాళ్లరిగేలా చిలమత్తూరు, హిందూపురం తిరుగుతున్నా తహాశీల్దార్ మాత్రం దొరకడం లేదని వాపోయాడు మండలంలోని పలగలపల్లి గ్రామానికి చెందిన శీనివాస్. తహాశీల్దార్ వచ్చేంత వరకూ తాను కార్యాలయం విడిచి వెళ్లనంటూ భీష్మించుకు కూర్చున్నాడు. తహాశీల్దార్ కనీసం ఫోన్‌లో కూడా అందుబాటులో ఉండటం లేదని, ఆయన వస్తే కానీ వెళ్లనంటూ కార్యాలయంలోనే ఒంటరిగా నిరసన వ్యక్తం చేశాడు.

స్వచ్ఛభారత్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండలంలో పని చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, రైతు సంఘం నాయకుడు కెకె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అయితే కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరుగుతుండడంతో అక్కడే గంట పాటు బైఠాయించారు. వారు మాట్లాడుతూ సుమారు 18 నెలల నుంచి వేతనాలు అందడం లేదని, ఇలా అయితే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. గతంలో 9 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా స్పందించిన ఉన్నతాధికారులు గ్రాంట్ వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకూ చెల్లించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించేంత వరకూ ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పారు. స్పందించిన ఎంపిడిఒ వెంకటరామిరెడ్డి, ఈఓఆర్‌డి సునీత, పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ లోపు బకాయి వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు అక్కులప్ప, అనిల్, అంజి, కదిరప్ప, గంగులప్ప, సుమారు 30 మంది కార్మికులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు



నూతన భవనాలను ప్రారంభిస్తున్న విద్యా సంస్థల ఛైర్మన్ సుమంత్ రామ్మూర్తి, పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి

ఎల్ఆర్‌జి పబ్లిక్ స్కూల్ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

మండల పరిధిలోని కిరికెర వద్ద నూతనంగా నిర్మించిన ఎల్ఆర్‌జి పబ్లిక్ స్కూల్ భవనాన్ని విద్యా సంస్థల ఛైర్మన్ సుమంత్ రామ్మూర్తి, పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి, రూరల్ సిఐ ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాలరెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించడం అభినందనీయం అన్నారు. విద్య వ్యాపారంగా మారిన తరుణంలో అతి తక్కువ ఫీజులు తీసుకుంటూ ఎల్ఆర్‌జి.పబ్లిక్ స్కూల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అందుకోసం కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించడంలో భాగంగా సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాలల రాష్ట నాయకులు పాంచజన్య శ్రీనివాసులు, ఎల్ఆర్‌జి విద్యా సంస్థల ఎఒ సంజీవ రెడ్డి, డైరెక్టర్ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, సుధ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి అధికారుల గైర్హాజరు

ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండల సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి జి.సోమశేఖర్‌రెడ్డి ఎంపిడిఒ వెంకటరామిరెడ్డిని ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ 3 నెలలకు ఓ సారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉందని, కావున భవిష్యత్తులో జరగబోయే ప్రతి మండల సమావేశానికి ప్రతి శాఖ అధికారి తప్పకుండా హాజరు కావాలన్నారు. మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా సుజల స్రవంతి పథకం కింద బోర్లు వేసి మోటార్ కనెక్షన్ ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంఇఒ కృష్ణనాయక్, ఎపిఒ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఈఓఆర్‌డి సునీత, సీనియర్ అసిస్టెంట్ ఎన్.అమీర్‌బాషా, సిడిపిఒ నాగలక్ష్మమ్మ, వైద్యాధికారి మహేశ్వర్‌మారుతి, పంచాయతీ కార్యదర్శులు బాషా, ఆంజనేయులు, శ్యామ్, సింగిల్‌విండో అధ్యక్షుడు పాలెం రామాంజులురెడ్డి, ఎంపిటిసిలు జయరామకృష్ణారెడ్డి, గంగోజమ్మ, భారతి, సర్పంచి శివప్పనాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి www.prajasakti.com


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

పకడ్బందీగా యూరియా పంపిణీ

అక్రమాలు జరిగితే కేసులు : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

యూరియా పంపిణీలో అక్రమాలు జరిగితే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం యూరియా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. యూరియా స్టాక్, సరఫరా పర్యవేక్షణలో ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రాబోయే రోజుల్లో ఎంత యూరియా అవసరమో ముందుగానే ఇండెంట్ పంపాలని ఆర్డీఓలకు సూచించారు. ఆర్‌ఎస్‌కెలు, సహకార పరపతి సంఘాల వద్ద నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అక్రమాలు జరిగినా, స్టాక్‌లో తేడాలు వస్తే వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. మండలాల వారీగా ఎప్పటికప్పుడు స్టాక్ పంపిణీ వివరాలు సేకరించాలన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి రామనాయక్, మార్క్ ఫెడ్ డిఎం గీత, డిసిఒ కృష్ణనాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాసు, విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-నల్లమాడ

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి తనయుడు, శ్రీబాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ నాగభూషణంనాయుడు మాట్లాడుతూ డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి టిడిపి శ్రేణులు, పేదలకు అన్నివేళలా అందుబాటులో ఉండి తన వంతు సాయం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కోట్లో మంజురెడ్డి, ప్రేమ్ నాథ్‌రెడ్డి, ఆర్‌వి.రమణ, లక్ష్మీపతి, శివప్రసాద్‌రెడ్డి, అరవింద్‌బాబు, కొండ్రెడ్డి బయారెడ్డి, ఎస్.కేశవరెడ్డి, సుబ్బారెడ్డి, పూల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : సప్తగిరి కళాశాలలో బాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె కిషోర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, కళాశాల పరిపాలన అధికారి గంగిరెడ్డి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.


కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీదేవి

ప్రజాశక్తి-చిలమత్తూరు



రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా మండలానికి చెందిన శ్రీదేవిని ప్రభుత్వం నియమించింది. శ్రీదేవి మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బాలకృష్ణ, టిడిపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శ్రీదేవి నియామకం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

బత్తలపల్లి : మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్‌ను శనివారం పిడి లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ముల్లగూరు అయ్యప్ప ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రామాపురం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెలలో 3 రోజుల పాటు 10వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బాల బాలికల జట్లు హాజరవుతాయన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.లక్ష్మినారాయణ, బాల్ బాడ్మింటన్ జిల్లా సెక్రటరీ వెంకటేష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గౌస్‌మొయిద్దీన్, టిడిపి నాయకులు సుబ్బరాయుడు, చెన్నకేశవులు, తరిగోపుల చౌదరి, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

చిలమత్తూరు : స్థానిక కెజిబివిలో శనివారం వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బాలల హక్కుల రక్షణ చట్టం, లైంగిక వేధింపుల చట్టం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం 260 మందిని వయసు ప్రకారం 20 మంది చొప్పున యువ గ్రూపులుగా విభజించి వాటి లక్ష్యాలను తెలిపారు. చివరగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిడిపిఒ లలితమ్మ, ప్రమీల, నాగలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, మండలి ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై 9న 'అన్నదాత పోరు'

మడకశిర టౌన్ : రైతుల సమస్యలపై వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ ఆర్డీవో కార్యాలయం ఎదుట 'అన్నదాత పోరు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టణంలో 'అన్నదాత పోరు' వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు, మందులు పంపిణీ చేయలేదన్నారు. దీంతో ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం చేపట్టనున్న అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, వైసిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, నరసింహమూర్తి, నాగరాజు, మధు, సతీష్‌కుమార్, జయరాజ్ పాల్గొన్నారు.

పులమతి జడ్పీ హైస్కూల్‌లో కంటి వైద్య శిబిరం

లేపాక్షి : మండలంలోని పులమతి జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం స్థానిక పిహెచ్‌సి ఆప్తాల్మిక్ ఆఫీసర్ సుబ్బారావు ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా 17 మందికి కొంతవరకూ కంటి లోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రభుత్వం ద్వారా అందించే కళ్లద్దాలను త్వరలో అందిస్తామని పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పఠాన్ బాబాద్దీన్ ఖాన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ముదిగుబ్బ : మండలంలోని ఎనుములవారిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామస్తులు మాట్లాడుతూ విద్యుత్ మోటార్ పని చేయకపోవటంతో గ్రామంలో కొన్ని రోజులుగా నీటి సరఫరా ఆగిందన్నారు. ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆన్‌లైన్ కార్యకలాపాలపై అవగాహన అవసరం

పుట్టపర్తి రూరల్ : ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఆన్‌లైన్ జరిగే వాటి గురించి అవగాహన కల్పించాలని ఎంఇఒ బొల్లె ప్రసాద్ తెలిపారు. మండలంలోని వెంగలమ్మచెరువు ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్‌ఎం జాకబ్ అధ్యక్షతన చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంఇఒ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ ఒక్కరూ శారీరక, మానసిక, లైంగిక దోపిడీకి గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆన్‌లైన్‌లో జరిగే మోసాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే 9 రకాలైన మాడ్యూల్స్‌ను చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అనంతపురంలో ఈ నెల 10వ తేదీ జరిగే కూటమి సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆ సభ సమన్వయకర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 'సూపర్ సిక్స్-సూపర్‌హిట్' సభ గురించి పార్టీ శ్రేణులకు వివరించారు. నియోజకవర్గ నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్లాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని, అన్ని వ్యవస్థలను నాశనం చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలు నెరవేర్చిందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే రాధాకృష్ణను ఎమ్మెల్యే సింధూర రెడ్డి శాలువాతో సన్మానించి సత్యసాయి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు రామాంజనేయులు, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, మైలే శంకర్, పరిశీలకులు బచ్చలి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, కుమ్మర శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్, రాష్ట్ర డైరెక్టర్లు కాలే నాయక్, యశోద, ఎల్‌ఐసి నరసింహులు, కొండమ రాజు, లాయర్ హరికృష్ణ, జ్యోతి ప్రసాద్, సుదర్శన్, సింగిల్ విండో అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం : ఈ నెల 10వ తేదీ అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ బిటి.నాయుడు పిలుపు నిచ్చారు. పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బిటి.నాయుడు మాట్లాడుతూ బహిరంగ సభకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తో పాటు కూటమినేతలు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి కూటమి శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డిఈ.రమేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అశ్వర్థరెడ్డి, కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను శనివారం పట్టణ సమీపంలోని మంగళకర ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో ఎస్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి గవ్వల రామ్మోహన్ మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత పవిత్రమైంది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే ఉపాధ్యాయులు చిరస్మరణీయులు అన్నారు. హెచ్‌ఎం జగదీష్‌కుమార్, వెంకటరమణ, శ్రీకాంత్, నాగార్జునుడు, నౌషాద్ అలీ, పాఠశాల సహాయకులు తిప్పేస్వామి, మల్లికార్జున, అమరచంద్ర బాబు, ముద్దు కృష్ణప్ప, అశోక్, మహబూబ్ బాషా, వరప్రసాద్, హైదర్‌వలి, బాబు, అశోక్, నరసింహ మూర్తి, సునీత, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సుధాకర్, చెన్నకేశవ, మారుతికుమార్, గౌస్ లాజమ్, తదితరులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు సంపత్‌కుమార్, వెంగమనాయుడు, రవిచంద్ర, జిల్లా కౌన్సిలర్స్ విజయ్‌కుమార్, కిష్టప్ప, రవినాయక్, జయప్రకాష్, వెంకటనారాయణ, జనార్ధన, గంగులప్ప పాల్గొన్నారు.


హిందూపురంలో సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

హిందూపురం : ఉత్తమ అవార్డు పొందిన మండలంలోని ఉపాధ్యాయురాలు విజయరాణి, మేళాపురం పాఠశాల ఉపాధ్యాయురాలు షమీంతాజ్, మేళాపురం ఎస్సీ కాలనీ పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ భార్గవి, కేశవమూర్తి, జడ్పీహెచ్‌ఎస్ పూలకుంట నాగరాజు, జడ్పిహెచ్‌ఎస్ సంతేబిదనూరు నందిని ఎంఐఎస్ పాండు, పిటిఐ అవార్డు గ్రహీతలను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంఇఒలు ఎస్.గంగప్ప, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నారాయణస్వామి, జిహెచ్ బాబు, చెన్నకేశవులు, గోపాల్, బాలా నారాయణస్వామి, నాగమణి, లీలావతిలు అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శివకుమార్, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండలంలోని మల్లమీదపల్లి రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ ప్రక్రియను తహశీల్దార్ బి.బాబు రావు, మండల వ్యవసాయ అధికారి సయ్యద్‌బాషా పరిశీలించారు. వారు మాట్లాడుతూ యూరియా అందుబాటులో ఉంచి అర్హులైన రైతులకు అందజేయాలని, త్వరలోనే మిగిలిన ఆర్‌ఎస్‌కెల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం గాండ్లపెంట లో రెండు ఎరువుల దుకాణాలు సందర్శించి రికార్డులు, ధరలను తనిఖీ చేశారు. యూరియా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తప్పవని ఎరువుల దుకాణ యజమానులను హెచ్చరించారు. వారి వెంట టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య, మాజీ ఎంపిటిసి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, అగ్రికల్చర్ అసిస్టెంట్లు మనోహర్, రవినాయక్, రైతులు ఉన్నారు.

నల్లమాడ : స్థానిక రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ముందుగా రైతులకు టోకెన్‌లు జారీ చేసి ఆ తర్వాత యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ రంగనాయకులు, వ్యవసాయ అధికారి అబ్దుల్‌హక్ పరిశీలించారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

రొద్దం : మండలంలోని నారనాగేపల్లి పంచాయతీ పరిధిలోని కను మర గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొట్టాల అంజి భార్య సుబ్బమ్మ (45) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకొన్న పంచాయతీ నాయకులు సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు నాగభూ షణ, ధనుంజయగౌడ్, లింగప్ప, పెద్దన్న, కోళ్ల శ్రీనివాసులు, నాగరాజు, అదే గ్రామానికి చెందిన డీలర్ సోమశేఖర్, సంజీవ రాయుడు, తిప్పన్న ఆర్థిక సాయం అందజేశారు.


కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

లేపాక్షి : స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త నరసింహ మూర్తి అనారోగ్యంతో బాధపడు తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్ కుమార్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి రూ. 60వేలు అందజేశారు. వారి వెంట నాయకులు అంగడి అంజి, రమేష్, నరసింహమూర్తి, కార్యకర్తలు ఉన్నారు.

వర్ష సైనిక్ స్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి-గుడిబండ


స్థానిక వర్ష సైనిక్ స్కూల్‌లో శనివారం కస్పాండెంట్ విటి. శ్రీనివాసులు, హెచ్‌ఎం నరసింహమూర్తి, అకడమిక్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ సమాజంలో గురువులకు ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు కూడా అత్యంత క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిడిపిఒ నూతన కార్యాలయం ప్రారంభం

సోమందేపల్లి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఉన్న ఓ భవనాన్ని సిడిపిఒ కార్యాలయానికి కేటాయించగా శనివారం సిడిపిఒ శాంతలక్ష్మి, ఎంపిడిఒ వెంకటలక్ష్మి, తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి.హరి ప్రారంభించారు. సిడిపిఒ మాట్లాడుతూ సోమందేపల్లి, పరిగి, గోరంట్ల మండలా లను క్లస్టర్‌గా ఏర్పాటు చేయడంతో స్థానిక మణికంఠ కాలనీలో ఖాళీగా ఉన్న ఒక పాత భవనాన్ని సిడిపిఒ కార్యాలయానికి కేటాయించారన్నారు. అది అనుకూలంగా లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ భవనాన్ని కేటాయించారన్నారు. ఈ కార్యాలయానికి తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరి సొంత ఖర్చులతో కిటికీలు, తలుపులు, ఫర్నిచర్ సమకూర్చారని తెలిపారు. అనంతరం సిసి హరిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, నారాయణ, సిఐటియు జిల్లా కోశాధికారి శ్రీదేవి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఏఈ సాయినాథ్‌గౌడ్‌కు వినతి పత్రం ఇచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఆరేళ్లుగా విద్యుత్ లో వోల్టేజి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ టిఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదన్నారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుల వల్ల ఇళ్లలో ఉన్న ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, బల్బులు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయ న్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, శంకర్, హర్ష భరత్, సాయికృష్ణ, వినోద్‌కుమార్, మనోహర్, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు


ఏఈకి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు


టిసి వరుణ్ సమక్షంలో జనసేనలో చేరిన కదిరి నియోజకవర్గ నాయకులు

బీఎస్పీ నుంచి జనసేనలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

అనంతపురం నగరంలో శనివారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్ సమక్షంలో పలువురు కదిరి నియోజకవర్గ బీఎస్పీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి భైరవప్రసాద్ ఆధ్వర్యంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మురళీగౌడ్, షమీమ్, పుష్ప, సురేష్, రెడ్డప్ప, బేగం, అనురాధ, క్రిష్ణ, నసీమా, ఫక్రున్, తదితరులు శనివారం జనసేనపార్టీలో చేరగా వరుణ్ వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. టిసి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా జిల్లా కమిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చేరిన వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పి.కుంట, గాండ్లపెంట మండలాల కన్వీనర్లు మేకలచెరువు చౌదరి, రవీంద్రనాయక్, అనురాధ, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతులకు మామిడి మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక ఎన్జీవో గ్రీన్ ట్రీ ఫౌండేషన్ సెట్రిస్ ఆర్గనైజేషన్ సహకారంతో రైతులకు త్వరలో ఉచితంగా పండ్ల మొక్కలు, నామమాత్రం రుసుముతో ఆగ్రో ఫారెస్ట్ మోడల్ అందిస్తామని ఫౌండేషన్ కోఆర్డినేటర్ మేడ చెన్నకృష్ణయ్య తెలిపారు. అలాగే రెండేళ్ల పాటు ఉచిత ట్రైనింగ్, వర్క్ షాప్ నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న వారు 7893271356లో సంప్రదించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, రైతు సంక్షేమమే గ్రీన్ ట్రీ ఫౌండేషన్ సెట్రిస్ సంస్థ యొక్క ఉద్దేశమన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కొన్నేళ్లుగా ఈ ఆర్గనైజేషన్ పనిచేస్తుందన్నారు. రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు సాగుతుందన్నారు.

గుండె, కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

హిందూపురం : క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన ఆరోగ్య సూత్రాలను పాటించడం వల్ల గుండె, కంటిని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు. వాసవ్య మహిళా మండలి విప్రో కేర్స్ సహకారంతో శనివారం కుషాల్ హెల్త్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 166 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. వైద్యులు కిషోర్, వెంకటరమణ నాయక్, వెంకటరమణ మాట్లాడుతూ గుండె జబ్బుల నివారణకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువు అదుపులో ఉంచుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, తగినంత నిద్ర ,మంచి ఆహారం , క్రమం తప్పకుండా వ్యాయామం వంటివి చేయాలని వివరించారు. డాక్టర్ కిషోర్ కంటికి సంబంధించి కూరగాయలు, పండ్లు ఎక్కువ తీసుకోవాలని, సెల్ ఫోన్, టీవీ ఎక్కువ చూడకుండా ఉండటం వల్ల కంటిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, కుషాల్ హెల్త్ కేర్ క్లినిక్ వైద్యులు సల్మా, మిజ్బా, సిబ్బంది రాధమ్మ, కృష్ణవేణి, మల్లీశ్వరి, శోభన, సువర్ణ, శిరీష, లలిత పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రత్న, ధర్మవరం సిఐ రెడ్డప్ప

హత్య కేసు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇటీవల ధర్మవరం పట్టణంలో సంచలనం రేపిన హత్య కేసును పోలీసులు 24 గంటల్లోపే ఛేదించారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ వి.రత్న కేసు వివరాలు వెల్లడించారు. లోకేంద్ర ఏడాది క్రితం ఆటో బాడుగ విషయంలో ఘర్షణ పడి శ్రీనివాసులురెడ్డిని హత్య చేశాడు. అప్పటి నుంచి పగతో రగిలిపోతున్న శ్రీనివాసులురెడ్డి కుమారుడు బాలకృష్ణారెడ్డి లోకేంద్రను హత్య చేసేందుకు పథకం వేశారు. ఆ ప్రకారం ఈ నెల 4వ తేదీ ధర్మవరంలోని శ్రీనిధి మార్ట్ సమీపంలో లోకేంద్ర బైక్‌పై వెళ్తుండగా నిందితులు వెనుక వైపు నుంచి కారుతో వచ్చి ఢీకొన్నారు. కింద పడిపోయిన లోకేంద్రపై బాలకృష్ణారెడ్డి, ఆయన స్నేహితులు ఆంజనేయులు, అలియాజ్ విచక్షణా రహితంగా వేట కొడవళ్లతో నరికి హత్య చేసి అనంతరం అదే కారులో పరారయ్యారు. కేసు నమోదు చేసిన ధర్మవరం రెండో పట్టణ పోలీసులు 24 గంటలు గడవక ముందే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అలాగే హత్యకు ఉపయోగించిన ఆయుధాలతో పాటు కారు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు. ఎస్పీతో పాటు ధర్మవరం సిఐ రెడ్డప్ప, తదితరులు ఉన్నారు.

అనుమానంతో భార్యను కడతేర్చిన భర్త

ప్రజాశక్తి-గాండ్లపెంట

అనుమానం అనే పెనుభూతంతో భార్యను భర్త దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం మండలంలోని తూపల్లి పంచాయతీలో చోటుచేసుకుంది. రూరల్ సిఐ నాగేంద్ర తెలిపిన వివరాలు.. తూపల్లికి చెందిన కె.మెహతాజ్(30), మన్సూర్ భార్యభర్తలు. వారికి ఓ కుమారుడు, కుమార్తె సంతానం. మెహతాజ్‌పై అనుమానంతో మన్సూర్ తరచూ గొడపడేవాడు. ఈ క్రమంలో శనివారం భార్యతో ఘర్షణ పడ్డ మన్సూర్ క్షణికావేశంలో రోకలి బండతో ఆమె తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మెహతాజ్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే రూరల్ సిఐ నాగేంద్ర, ఎన్‌పి.కుంట ఎస్ఐ వలిబాషా, ట్రైయినీ ఎస్ఐ రవికుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితుడు మన్సూర్ పరారీలో ఉన్నాడు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని నిమ్మలకుంట గ్రామంలో శనివారం తెల్లవారు జామున ఓ మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లాడు. వివరాలు.. గ్రామానికి చెందిన లలితమ్మ, భర్త కుళ్లాయప్ప ఇంటి ముందు మంచంపై నిద్రించారు. తెల్లవారుజామున ఇద్దరు దుండగులు లలితమ్మ మెడలోని బంగారు గొలుసును లాక్కుని ధర్మవరం వైపు పరుగులు తీసినట్లు బాధితులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గొలుసు చోరీ కేసును త్వరలోనే ఛేదిస్తామని ఎస్ఐ తెలిపారు.

పకడ్బందీగా సర్వే

ప్రజాశక్తి-బత్తలపల్లి

భూ వివాదాలు తలెత్తకుండా ప్రజలకు చెందిన ఆస్తులపై వివరాలు సేకరించేలా చేపట్టిన స్వ మిత్ర సర్వేను శనివారం అధికారులు మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో పకడ్బందీగా చేపట్టారు. డిప్యూటీ ఎంపిడిఒ క్రిష్టప్ప మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చెందిన ప్రతి ఆస్తిపై ఖచ్చితమైన వివరాలు సేకరించే క్రమంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారన్నారు. సర్వే అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలు భూ సమాచారాన్ని, ఖచ్చితమైన వివరాలను తెలుపుతూ సహకరించా లన్నారు. స్వమిత్ర సర్వే ద్వారా భూస్వామ్య హక్కులకు స్పష్టతతో పాటు భవిష్యత్తులో ఎలాంటి వివా దాలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సంజీపురం పంచాయతీ సెక్రటరీ భాస్కర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జగన్, తదితరులు గ్రామస్తులకు స్వమిత్ర సర్వేపై అవగాహన కల్పించారు.

పేద కుమ్మర్లను ఆర్థికంగా ఆదుకుంటాం

ప్రజాశక్తి-బత్తలపల్లి

నిరుపేదలైన కుమ్మర్లను ఆర్థికంగా ఆదుకుంటామని కుమ్మర శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్ భరోసా ఇచ్చారు. బత్తలపల్లిలో శనివారం ఈశ్వర్‌ను కుమ్మర సామాజిక వర్గం ప్రజలు సన్మానించారు. ఈశ్వర్ మాట్లాడుతూ జిల్లాల వారీగా పర్యటించి కుమ్మర్లను కలిసి వారి సమస్యలు తెలుసుకుని, వాటిని స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. కుమ్మర్లు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించి ఆత్మీయ సమావేశాలు నిర్వహించి అందరినీ కలుస్తానన్నారు. అనంతరం సంఘం జిల్లా నాయకులు మదనాపు కొండన్న ఛైర్మన్ ఈశ్వర్, డైరెక్టర్ సజ్జలదిన్నె కుమ్మరి వెంకటసుబ్బయ్యను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఓబుళపతి, రామాంజనేయులు, గోపి, వేణు, సురేష్, భాస్కర్, రాఘవేంద్ర, మహేష్, నాగభూషణ, రాము, కపాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కుమ్మర శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్

నిమజ్జనం.. యువత కోలాహలం..!

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఈ వారం ఘనంగా జరిగాయి. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు కొలువుదీరాయి. యువత పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు కోలాహలం కన్పించింది. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా మండపాల వద్ద డ్యాన్స్‌లతో సందడి చేశారు. నిజమ్జనం రోజు రంగులు చల్లుకుంటూ యువత ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ ప్రాంతాల్లో ఐదు రోజులకు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు. నిజమజ్జనంలో భాగంగా సమస్యత్మాకంగా ప్రాంతాలైన కదిరి, హిందూపురం ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకుండా నిజమజ్జన కార్యక్రమాలను పోలీసులు పూర్తి చేశారు. కాగా తాడిపత్రి పట్టణంలో జరిగిన నిమజ్జనం సందర్భంగా టిడిపి మద్దతుదారుల మధ్య ఘర్షణ నెలకొంది. దీనిపై పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో నిజమజ్జన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసులు ఆదేశం చిన నేపథ్యంలో ఆ గ్రామ దళిత కాలనీ వాసులతో వివాదం నెలకొంది. పోలీసులు దళిత యువకులపై అకారణంగా లాఠీఛార్జి చేశారంటూ దళిత కాలనీ వాసులు ఆరోపించగా.. విధుల్లో ఉన్న పోలీసుల చొక్కా పట్టుకునేందుకు తాము అలా ప్రవర్తించాల్సి వచ్చిదంటూ పోలీసులు వివరణ ఇచ్చారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరోసారి తన మాటలతో రైతుసంఘం నాయకులపై రెచ్చిపోయారు. ఎమ్మెల్యే స్థాయిని మరిచి ఏకంగా 'తంతానంటూ' బూతులతో రెచ్చిపోయారు. అనంతపురం జిల్లా గుత్తి, పామిడి ప్రాంతాల్లో సోలార్ భూ నిర్వాసిత ప్రాంతాల్లో పరిశీలనకు వెళ్లిన ఎపి రైతు సంఘం నాయకులపై ఎమ్మెల్యే ఫోన్‌లో బూతుపురాణం అందుకున్నారు. మీకేమి పని అక్కడ అంటూ మండిపడ్డారు. ఆ తరువాత గుత్తిలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే అక్కడికి తన అనుచరులను పంపి బెదిరించే ప్రయత్నం చేయడం గమనార్హం. ఎమ్మెల్యే బెదిరిం పులకు దిగడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఏదైనా సంఘాలు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే ఈ రకంగా బెదిరింపులకు దిగడం విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రజాప్రతినిధిగా సమస్యలను అందరి నుంచి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాల్సింది పోయి. ఈ రకంగా సమస్యను వెలుగులోకి రానివ్వ కుండానే అడ్డుకోవాలని ప్రయత్నించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు.

ఈ వారంలోనూ రైతులకు ఎరువులు, యూరియా కష్టాలు తప్పలేదు. వీటి కోసం ఆర్‌ఎసకెలు, సొసైటీ కేంద్రాలు, ప్రయివేటు ఫర్టిలైజర్స్ షాపుల వద్ద రైతులు రోజుల తరబడి ఎదురు చూశారు. ఓ వైపు అధికారులు రైతులందరికీ యూరియా అందుబాటులో ఉందని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం ఈ పరిస్థితి కనిపించలేదు.

